# AWARDS SPORTS (2022 -2023)

# Two City College students win big at fencing tourney

CITY BUREAU
yderabad

Two students of the Gov-rnment City College have von medals in the Junior National Fencing competi-ions at Cuttack. P Vamshi nd Baby Reddy, both in irst-year BA, won gold and ilver respectively. Princi-al Dr P Bala Bhaskar, who elicitated them, said ames and sports help stu-ents reach higher levels nd fulfill their aspirations.



*P Vamshi and Baby Reddy, both in first-year BA, won gold and silver respectively at the Junior National Fencing competitions.*

## జాతీయ స్థాయి క్రీడల పోటీలలో పథకాలు సాధించిన సిటీ కళాశాల విద్యార్ధులు

యాకుత్‌పుర, జూలై 5 ప్రభాతవార్త : ఒరిస్సా రాజధాని కటక్‌లో జరిగిన జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలలో ప్రభుత్వ సిటీకళాశాలలో బిఏ ప్రథమం సంవత్సరం చదువుచున్న పి.వంశీ కుమారి, బేబీ రెడ్డిలు బాలురు, బాలికల విభాగంలో బంగారు,రజత పతకాలను సాధించారు. జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలలో పత కాలు సాధించిన విద్యార్ధులను సిటీ కలాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బాల భాస్కర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల డైరెక్టర ప్రసాద్ బాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడల్లో రాణించిన సిటీ కళాశాల విద్యార్థులు



ఫెన్సింగ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్, ఫిజికల్ టీచర్

చార్మినార్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డా.పిబాల భాస్కర్ అన్నారు. మంగళవారం ఫెన్సింగ్ పోటీలో గెలుపొందిన ఇద్దరు క్రీడా కారులను ఫిజికల్ డైరెక్టర్ శ్రీ ప్రసాద్ బాబుతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులే కాకుండా మానసికోల్లాసం, శారీరక దృఢత్వం కోసం క్రీడల్లో రాణించాలన్నారు. ఒడిశా రాజధాని కటక్‌లో జరిగిన జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో కళాశాల విద్యార్థులు ఇద్దరు పతకాలు సాధించి సత్తా చాటారన్నారు. బీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న పి.వంశీ, కుమారి బేబీ రెడ్డి జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ పోటీలలో బాలురు, బాలికల విభాగంలో బంగారు, రజత పతకాలు సాధించి, జాతీయస్థాయిలో కళాశాల పేరును నిలిపారని వారిని అభినందించారు. వారు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించటానికి అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్ సహకారం అందిస్తారన్నారు.